



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
ఆదివారం 4 జనవరి 2026 పేజీలు 11

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

- రోడ్డు భద్రత అందరి బాధ్యత
- రోడ్డు భద్రత మాసోత్సవాల్లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 3): రోడ్డు భద్రత అందరి బాధ్యత అని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శనివారం కొడంగల్‌లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు, యువకులతో కొడంగల్ చౌరస్తాలో మానవహారంగా ఏర్పడి ట్రాఫిక్ నిబంధనలపై ప్లకార్డుల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు. నేటి సమాజంలో రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా మానవ తప్పిదాల కారణంగానే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. క్షణ కాలం అజాగ్రత్త, మితిమీరిన వేగం నిండు ప్రాణాన్ని బలి తీసుకోవడమే కాకుండా ఆ కుటుంబాన్ని రోడ్డున పడేస్తుందన్నారు. వాహనదారులు తమ ఇళ్ల వద్ద తమ కోసం ఎదురు చూసే తల్లిదండ్రులు, భార్యా పిల్లలను గుర్తుంచుకొని వాహనాలు నడపాలన్నారు. ముఖ్యంగా యువత బైక్ రేసింగ్‌లు, విన్యాసాల జోలికి

మిగతా 2లో



# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

- మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి
- 13 మంది మహిళా ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ సన్మానం
- జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా సావిత్రీబాయి పూలె జయంతి వేడుకలు



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి3) : విద్యార్థులకు విద్యాబోధనతో పాటు సామాజిక రుగ్మతలను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అన్నారు. దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలె జయంతిని తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్‌లో సావిత్రీబాయి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 13 మంది ఉత్తమ ఉపాధ్యాకులను కలెక్టర్ శాలువా, పూల మాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రీబాయి చేసిన సేవలను కొనియాడారు. దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలి, సంఘ సంస్కర్తగా సావిత్రీబాయి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. మహిళల హక్కుల కోసం తన వంతుగా కృషి చేశారని తెలిపారు. మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. 19వ శతాబ్ధంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పించేందుకుఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మాజోతిరావు పూలె విషేష కృషి చేసినట్లు చెప్పారు. సావిత్రీబాయి పూలె 1848లో పూణెలో మహిళలకు

మిగతా 2లో



## కూచిపూడి నృత్య ప్రదర్శనల గిన్నిస్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన విశాలాక్షి

గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 03) మైలార్ దేవ్ పల్లి పరిధిలోని దుర్గా నగర్ ప్రాంతానికి చెందిన జి. విశాలాక్షి గచ్చిబౌలి స్టేడియం లో 2025 డిసెంబర్ 27వ తారీఖున భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో చేపట్టిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో గిన్నిస్ రికార్డు బ్రేక్ చేసింది. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభను కనబరిచి చిన్న వయసులోనే గిన్నిస్ రికార్డును బ్రేక్ చేయడంతో. విశాలాక్షిని కూచిపూడి నృత్య గురువులు ప్రశంసించడంతో పాటు అభినందించారు.

## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేస్తాం

- జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి

2లో



# ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేస్తాం

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తి చేస్తామని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు. శనివారం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియపై, లక్ష్యం మేరకు మ్యాపింగ్ పూర్తి చేసే విధంగా జిల్లా కలెక్టర్ లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నిక అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులకు విధివిధానాలను సూచించారు. రాబోవు12 రోజుల్లోగా నిర్దేశించిన లక్ష్యం మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు 30 వేల నుండి 40 వేలు, సహాయ ఎన్నికల అధికారులు 3 వేల నుండి 4 వేలు, బి ఎల్ ఓ సూపర్వైజర్లు 300 నుండి 400 లు, బిఎల్ఓ లు 30 నుండి 40 వరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టాలని ఆయన తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి మ్యాపింగ్ చేసే విధంగా చూడాలని అధికారులకు తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ




సందర్భంగా వికారాబాద్ జిల్లాలో రోజువారీగా నిర్దేశించిన లక్ష్యం మేరకు 16264 ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ ను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 52.65 శాతం మ్యాపింగ్ చేపట్టడం జరిగిందని, నిర్దేశించిన సమయం లోగా 75 శాతం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టి పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. వివిధ ఎన్నికల బాధ్యతల్లో ఉన్న అధికారులకు నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి మంగి లాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నైమత్ అలీ, వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మి నారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## యాసంగి సాగు అంచనా 1.57 లక్షల ఎరాలు
## ఇప్పటి వరకు సాగైంది 32 వేల ఎరాలే



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి3): జిల్లాలో యాసొంగి సాగు 1.57లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని అంచన వేయడం జరిగిందని, ఇప్పటి వరకు కేవలం 32 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయాధికారి ఉష తెలిపారు.

**అందుబాటులో యూరియా..**

ప్రస్తుతం జిల్లాలో మార్క్‌ఫెడ్, ప్రైవేట్ డీలర్లు, ప్రాథమిక సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, హకా సెంటర్లలో 4390.255 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. రైతులకు కావాల్సిన యూరియా సరఫరా చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) ః గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో రూ.50లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.పేద ప్రజల సంక్షేమాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఆహోర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం మాజీ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు సున్నపు వసంతం, తంగడపల్లి గ్రామ సర్పంచ్ పామెన రాములు, రావులపల్లి సర్పంచ్ రాంచంద్రయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బేగరి రాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, రాములు, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటుచేసి బోధన చేసినట్లు చెప్పారు. ఆమె స్ఫూర్తితో మహిళ ఉపాధ్యాయులు పుస్తకాల్లోని పాఠ్యాంశాలనే కాక విద్యార్థులకు సామాజిక అంశాలపట్ల అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో నేటికి కొంత మంది బాల్య వివాహాలను చేస్తున్నారని, సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు ప్రోత్సహించాలన్నారు. బాలికలు ఉన్నత విద్యాభ్యాసం కోసం కొనసాగించేలా ప్రతి ఒక్కరు ప్రొత్సహించాలన్నారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన బోధన అందించి ఉత్తమ ఫలితాలుసాధించవచ్చని, అందుకు వీరంతా కృషి చేయాలని, నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారంతా మరింత బాధ్యతతో విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సుశీందర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నీర్ణత గడువులోగా పూర్తి చేస్తాం : జిల్లా కలెక్టర్**

బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. శనివారం రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి వీడికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడారు. ఎస్ఐఆర్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నీర్ణత గడువులోగా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో డీఆర్వో సంగీత, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అందరి బాధ్యత

మొదటిపేజీ తరువాయి...

వెళ్లకూడదని, హెల్మెట్ అనేది కేవలం చలాన్‌ల నుంచి తప్పించుకునేందుకు కాదని, ప్రాణాలకు రక్షణ కవచంగా ఉంటుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం, వాహనాలు నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం లాంటి ప్రాథమిక సూత్రాలను పాటించాలన్నారు. నిబంధనలు అనేవి శిక్షల కోసం కాదు, మీ క్షేమం కోసం రూపొందించబడ్డాయన్నారు. వేగాన్ని మనస్సు ద్వారా నియంత్రించుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ట్రాఫిక్ క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలని, తమ ఇళ్లలో పెద్దలు నిబంధనలు ఉల్లంఘిస్తే వారిని వారించే బాధ్యత తీసుకోవాలని



సూచించారు. రోడ్డు భద్రత అనేది కేవలం నెల రోజుల కార్యక్రమం కాదని, ప్రతీ రోజు, ప్రతీ ప్రయాణంలో అనుసరించాల్సిన జీవన విధానం అన్నారు. పోలీసు శాఖ నిరంతరం ప్రజల రక్షణ కోసం పాటు పడుతుందని, ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు, హెచ్చరిక బోర్డుల ఏర్పాటు లాంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు బాధ్యాతయుతమైన పౌరులుగా ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తూ సురక్షిత ప్రయాణాన్ని సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, ఏఎంవీఐ శ్రీలక్ష్మి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఎంవీఐ నరేంద్రనాయక్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవీ.సత్యనారాయణ, లారీ, ఆటో యూనియన్ సభ్యులు, కళాశాల, పాఠశాలల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే కు నివాళులు అర్పించిన క్యాద్గిరా సర్పంచ్, ఉప సర్పంచ్



బషీరాబాద్ ,మేజర్ న్యూస్ (జనవరి 03)ః మహాత్మ జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బషీరాబాద్ విద్య వనరుల కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన పూలే సావిత్రిబాయి పూలే చిత్ర పటం దగ్గర క్యాద్గిరా సర్పంచ్ పి.జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాసిం పాషా కలిసి పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడుతూ కుల, మతాలకతీతంగా అందరం కూడా వాళ్ళ బాటలో పయనిద్దామని వారిని ఆదర్శంగా తీసుకొని మెరుగైన సమాజం నిర్మిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సి సిబ్బంది రాహుల్, కమల్, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన దోసకాయల వెంకటేష్

★ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03)ః మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండల నూతన తాసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ గులాం ఇద్రిస్ ను శనివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు బండి జగన్నాథం లక్ష్మాపూర్ గ్రామంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. తాసిల్దార్ ఇద్రిస్ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కార దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండి జగన్నాథం, మర్యాల వీరేషం గుప్తా, గుర్రం బస్వా రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కటికల వైద్యనాథ్, వేణుగోపాల్ రావు, మాడమైన సత్యనారాయణ, కిసరి వెంకటేష్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 03)ః కుల్కచర్ల మండలం పరిధిలోని సాల్విడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ చిన్న రాములు, ఉపసర్పంచ్ సంధ్య ప్రభాకర్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్, బుడ్డయ్య, చంద్రయ్య, బాలయ్య, వెంకటయ్య, హనుమంతు, బుగ్గయ్య, అనంతయ్య, మొగులయ్య , నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో సావిత్రిబాయి పూలే జయంతి

కొడంగల్, మేజర్ న్యూస్ (జవవరి 3): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు తాండూరు టౌన్‌లో బీసీ సర్పంచ్‌లకు ఘనంగా సన్మానం

▶▶ రాజకీయ పార్టీ లకు అతీతంగా నిర్వహణ ▶▶ బీసీ సంఘం నేతలు పిలుపు




తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 03)ః తాండూరు టౌన్ లో నేడు ఆదివారం నాడు తాండూరు నియోజకవర్గం బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ సర్పంచ్ లకు సన్మానం చేయనున్నారు రాజకీయ పార్టీ లకు అతీతంగా ఈ సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేశారు తాండూరు నియోజకవర్గం లోని తాండూరు, పెద్దేముల్, యాలల, బషీరాబాద్, కోట్ పల్లీ, మండలాల్లోని వివిధ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ లుగా గెలుపొందిన బీసీ లకు సన్మానం చేయడానికి ఏర్పాట్లు చేశారు బీసీ సంఘం జాతీయ కార్య వర్గ సభ్యులైన రాజ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగనుంది ఈ కార్యక్రమాన్ని టౌన్ లోని ఎంపీటీ పంక్షన్ హల్ లో ఉదయం పది న్నర గంటలకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో మేధావులు, విద్యావేతలు, స్వచ్చంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం లో బీసీ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాకులు కోరారు.

## కీసరలో రోడ్డు సేఫ్టీ సదస్సు నిర్వహించిన ఎస్సై నాగరాజు




కీసర, మేజర్ న్యూస్ (జనవరి 03)ః వాహనదారులందరు రోడ్డు సేఫ్టీపై అవగాహన కలిగియుండాల్సిన అవసరం ఎంతైనా ఉందని కీసర ఎస్సై నాగరాజు పేర్కొన్నారు. శనివారం కీసర ప్రధాన చౌరస్తాలో మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు కీసర పోలీసులు, ఎస్సై నాగరాజు సారథ్యంలో నేషనల్ రోడ్డు సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటో, డిసిఎం, లారీ, క్యాబ్స్, ద్విచక్ర వాహన డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలపై వివరిస్తూ జాగ్రత్తలు తెలియజేశారు. ప్రతి వాహనదారుడు బాధ్యతతో హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, వాహనాలను బాధ్యతతో ఎడమవైపునే నడుపుతూ నియంత్రణ వేగంతో ప్రయాణం చేయాలన్నారు. వాహనాలు నడిపే క్రమంలో మద్యం సేవించరాదని, ట్రాఫిక్ రూల్స్ విదిగా పాటించాలని తెలియజేశారు. రూల్స్ అతిక్రమిస్తే చర్యలు కఠినంగా ఉంటాయనే విషయం మారువద్దని హెచ్చరించారు.

## సావిత్రిబాయి పూలే జయంతి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 3): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రమేశ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్ హజరై మాట్లాడారు. అణగారిన వర్గాల స్త్రీల విద్య కోసం సావిత్రిబాయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శివ, అంగన్‌వాడీ టీచర్ రమాదేవి, మోతిబాయి, మునిబాయి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సామల యాదిరెడ్డి, సామల సందీప్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఘట్‌కేసర్ సర్కిల్, పోచారం డివిజన్ పరిధిలో ఎస్‌వైఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సామల యాదిరెడ్డి, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సామల సందీప్ రెడ్డి శనివారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## మండల కేంద్రంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03)ః మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో మహిళా అభిఉన్నతి కోసం విశేషంగా కృషి చేసిన సామజిక ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్బంగా వారిని సమర్పించుకుంటూ... జాతీయ మహిళా ఉపాధ్యాయులు దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న ఈ సందర్బంగా సర్పంచ్ సి ఎచ్ శివయ్య మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.విద్య, వైద్యం తదితర రంగాలలో పాటు రాజకీయ రంగంలో కూడా కీలక పాత్ర పోషించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్శోభ రాజురెడ్డి,జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప వికారాబాద్ కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కాయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య,సహాయ కార్యదర్శి గొల్ల చందు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి,పట్టా లాలు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలపై 'ఫోకస్'... : సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామం నుండి రైతుల పంట పొలాలకు వెళ్లే పాతకంచ త్రోవ ( దారి) ఫార్మేషన్ రోడ్డు పనులు చేపట్టారు.రోడ్డుపై నీరు నిలవకుండా రోడ్డుకి ఇరువైపులా కాలువలు తీశామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండేళ్లుగా గ్రామంలో పాలన వ్యవస్థ సరిగ్గా లేక రోడ్లు,డ్రైనేజ్,విద్యుత్,అసంపూర్తి భవనాలు,రెవెన్యూ సమస్యలు తిష్ట వేశాయన్నారు.ఒక్కొక్కటిగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం: చెన్గోముల్–మన్నెగూడ రోడ్డు కిరివైపులా భారీగా పెరిగిన పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. నిత్యం రోడ్డుపై వాహనాల రద్దీ కారణంగా ఏపుగా పెరిగిన పొదలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.ప్రజల సంక్షేమం,ప్రమాదాల నివారణకు పనులు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు ఎజాస్,సాయికుమార్ గ్రామ పెద్దలు చంద్రయ్య,శ్రీశైలం యాదవ్,గౌరీ శంకర్, రామస్వామి గౌడ్,హరీష్ పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి : సర్పంచ్ రాజు గొల్లూరి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 03): మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని సర్పంచ్ రాజు గొల్లూరి అన్నారు. శనివారం మండలంలోని తూప్రాఖుర్దు గ్రామంలోని మహిళాలకు ఇందిరమ్మ చీరాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ..మహిళాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం,వడ్డీలేని రుణాల వంటి ఎన్నో సదుపాయాలు సమకూర్చడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ చీరాలు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళాలకు అందిచడం జరుగుతందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి



## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 03): గ్రామ పంచాయతీ ఎన్నికైన నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచించారు. మండలంలోని కొలనుగూడ గ్రామ పంచాయతీ పాలక వర్గం సర్పంచ్ గొరెకెల బీరప్ప ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 195 వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంతో పోరాడి నిధులు తీసుకవస్తానని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసి వారిలో ఉపసర్పంచ్ బండ వేణు, గ్రామ మాజీ సర్పంచ్ ఆదర్ల గీతేశ్వరి గణేష్, వార్డు సభ్యులు ఆదర్ల వెంకటేష్,సుహసిని,శ్రీకాంత్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కర్రె బాలకృష్ణ, గ్రామ ప్రజలు బత్తుల పద్మజరెడ్డి,గొరెకల అనిత, వేల్పుల శ్రీనివాస్,బాలాపురం రవి, వేల్పుల మల్లేష్, కుమార్, ఆదరణ వినోద్, విక్రమ్,మధు తదితరులు పాల్గొన్నారు.

# లింగరెడ్డిగూడలో పవువైద్య శిభిరం...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 03 ):మండల పరిధిలోని లింగరెడ్డిగూడ గ్రామంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిభిరాన్ని నిర్వహించారు. శనివారం గ్రామంలోని గోపాలమిత్ర కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.విజయ్‌కుమార్, డాక్టర్ ముక్కంటి రాజ్, డాక్టర్ కె.సునీతలు గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్‌కుమార్, ఉప సర్పంచ్ ఆశోక్‌లతో కలిసి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా వైద్యులు గ్రామంలోని పవువులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. గర్భకోశ వ్యాధులు గల పశువులకు వారు పరీక్షలు జరిపి మందులు అందించారు. నట్టల నివారణ మందులను పంపిణీ చేసి పాడి రైతులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. పవుల ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు పాటి ంచాలని, పశువులు ఆరోగ్యంగా ఉంటేనే పాడిరంగం బాగుపడుతుందని, పాడిరైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మల్లేష్‌యాదవ్, గోపాలమిత్ర సూపర్వైజర్ బండ వెంకటేష్, క్యాంపు సమన్వయకర్త చంద్రయ్య, గోపాల మిత్రులు లక్ష్మయ్య, మహేష్, సిబ్బంది లక్ష్మీనరసింహా, గ్రామస్థులు వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు – రైతులందరికీ అందుబాటులో యూరియా : ఏడిఏ శోభారాణి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03) యూరియా పై రైతులు ఆందోళన చెందవద్దని అందరికీ అందుబాటులో యూరియా నిలువలు ఉన్నట్లు ఆమనగల్లు ఏడిఏ శోభారాణి చెప్పారు. శనివారం పట్టణంలోని రైతు వేదికలో ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి, మాడుగుల మండలాల ఎరువుల డీలర్ల తో ఆమె సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఆమె దుకాణాలలో యూరియా నిలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె యూరియా విక్రయాలపై డీలర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 31 నాటికి డివిజన్ కు 1750 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశారని, గతంతో పోలిస్తే 750 మెట్రిక్ టన్నులు అధికంగా సరఫరా అయినట్లు వివరించారు. డీలర్లు ఉదయం ఆరు గంటలకు దుకాణాలను తెరిచి రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాలని ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలని ఆదేశించారు. దుకాణాలలో రాష్ట్ర, జిల్లా, మండల సహాయ కేంద్రాల ఫోన్ నెంబర్ల ను రైతులకు కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆమె సూచించారు. రైతులు తమ ఆధార్, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ కాపీలను డీలర్లకు చూపించి యూరియా తీసుకోవాలని చెప్పారు. డీలర్లు భూమి విస్తీర్ణం అనుసరించి యూరియా అందించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగించ వద్దని కలిగించిన డీలర్ల పై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

# ఘనంగా సావిత్రిబాయిపూలే 195 వ జయంతి





కందుకూరు, మేజర్‌న్యూస్(జనవరి 03): దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే 195 జయంతిని శనివారం కందుకూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని కందుకూరు,నేదునూరు, పులిమామిడి పలు పాఠశాలలో పూలే జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సావిత్రిబాయిపూలే చరిత్రను వివరించారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కందుకూరు, నేదునూరు ప్రధానోపాధ్యాయులు వి.అంజయ్య, శ్రీనివాస్ శర్మ,గోపాల్,డాక్టర్ ఎండి బషీర్, గ్లోరి,శ్రీవాణి,విజయమోహన్‌రెడ్డి ఎండి అబ్దుల్లా, హసునోద్దిన్, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తా... సర్పంచ్ నవకిరణి..

## సావిత్రిభాయి పూలేకి జయంతి నివాళ్లర్పించిన గ్రామ సర్పంచ్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 03 ) :ఎలికట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌళిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి కృషి చేస్తా అని గ్రామ సర్పంచ్ వాకిటి నవకిరణినర్సింహ అన్నారు. శనివారం తొలి మహిళా ఉపాధ్యాయురాలు బడుగుల అభ్యున్నతికి పాటు పడిన మహనీయురాలు సావిత్రిభాయిపూలే జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఆమే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి పూలమాలతో నివాళ్ళర్పించారు. ఈ సంధర్భంగా సావిత్రిభాయి ధీరత్వాన్ని, మహిళల అభ్యున్నతికి ఆమే చేసిన కృషిని కొనియాడారు. సావిత్రిభాయి పూలే ధైర్య సాహసాలను ఉనికి పుచ్చుకొని బాలబాలికలు ఉన్నత లక్ష్యాలను చేరాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సక్కుభాయి తదితరులు శాలువాలతో సత్కరించి శుభాక్షాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కృష్ణమ్మ, రజిత, రే ణుకాదేవి, మాలతి, స్వప్న, ప్రవీణ్‌కుమార్, మోహన్‌బాబు, గ్రామ ఉపసర్పంచ్ అభినవ్, వార్డు సబ్యులు శ్రీశైలం, కళమ్మ, రాము, ప్రమీల, అంగన్వాడీ టీచర్స్ రంగమ్మ, రోజమ్మ, గ్రామస్తులు కృష్ణయ్య, రాములు, గిరి, యాదగిరి, బోనయ్య, యాదయ్య, నవీన్‌కుమార్, నరేష్, రాజేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే పేదరికాన్ని అధిగమించవచ్చు

## ★ బీఆర్ఆర్ పౌండేషన్ ఛైర్మెన్ బూడిద రాంరెడ్డి

మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 03) : విద్య ద్వారా మాత్రమే పేదరికాన్ని అధిగమించవచ్చని బీఆర్ఆర్ పౌండేషన్ ఛైర్మెన్ బూడిద రాంరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నోముల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే హస్టల్‌లోని పదవ తరగతి విద్యార్థులకు ఆల్‌ఇన్‌వన్ బుక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళికబద్దంగా చదువుకొని మంచి ర్యాంక్‌లు సాధించాలని కోరారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. పదవ తరగతిలో 570 పైన మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 25 వేలు బహుమతిగా ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, బీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు పున్నం రాము, బూడిద చిన్న రాంరెడ్డి, ఎండీ సద్దాం, వేణు, రంజిత్, పవన్, రాజు, శివ, రజినీకాంత్ తదితరులు ఉన్నారు.



# సావిత్రిబాయి పూలే ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

- మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి
- విద్యార్థులు సామాజిక శ్రేయస్సు కోసం ముందుకు సాగాలి
- సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి







ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 03): భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సామాజిక శ్రేయస్సు కోసం కృషి చేయాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోయపల్లి కొండల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, ఉపాధ్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలిని శాలువాతో సత్కరించి భారత రాజ్యాంగం పుస్తకాన్ని బహుకరించారు. అనంతరం కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులు సంఘ సంస్కర్తల జీవితాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకు ముందు స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య మాట్లాడుతూ..బడిలో భారత రాజ్యాంగం కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శాయ ఆలోచన పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు రాజ్యాంగం పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.రాందాస్, అనురాధ, భవాని, అమరేశ్వరి, పి.రాజు, పీఈటీ ఎం.విజయ్ కుమార్, కంప్యూటర్ ఉపాధ్యాయురాలు సుష్మ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలే సమాజానికి దిశానిర్దేశం

- మహిళా విద్య- సమానత్వానికి ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం: తాళ్లపల్లి రమేష్ గుప్త
- మేడ్చల్ జిల్లాలో ఫోరం ఫర్ ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ ఘన నివాళులు




మేడ్చల్,మేజర్ న్యూస్(జనవరి 03): భారతదేశ మహిళా విద్యా ఉద్యమానికి బాటలు వేసిన మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని శనివారం మేడ్చల్ జిల్లాలో ఫోరం ఫర్ ఆర్టీఐ అండ్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మేడ్చల్ జిల్లా కో–ఆర్డినేటర్ రమేష్ గుప్తా అధ్యక్షతన ఈ కార్యక్రమం క్రమబద్ధంగా, ఘనంగా జరిగింది. అసోసియేషన్ నేషనల్ చైర్మన్, వ్యవస్థాపక అధ్యక్షులు డా. కొమ్మోజు రమేష్ సూచన మేరకు జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం ప్రారంభంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కో–ఆర్డినేటర్ రమేష్ గుప్తా మాట్లాడుతూ, మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్న అవమానాలు, అడ్డంకులు నేటి సమాజానికి గొప్ప పాఠమని అన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం, కుల వివక్ష నిర్మూలన కోసం ఆమె చేసిన పోరాటం నేటికీ మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి, నర్సింహులు పటేల్, మహేందర్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, ఓంకార్ ఆనంద్ తదితరులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు. సమాజంలో విద్య, మానవ హక్కులు, మహిళా సాధికారత కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఘన నివాళుల కార్యక్రమం శాంతియుతంగా, క్రమబద్ధంగా నిర్వహించబడి విజయవంతంగా ముగిసింది.

# హెల్మెట్లు ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి...

## తూముకుంటలో సాయి తేజ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ






శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 03): జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు శనివారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శామీర్‌పేట డివిజన్ తూముకుంటలో రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు.సాయి తేజ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ర్యాలీ సందర్భంగా విద్యార్థులు "హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి", "సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపొద్దు", "ట్రాఫిక్ నియమాలు పాటించండి" అంటూ నినాదాలు చేస్తూ ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎద్దు నాగేష్ యాదవ్, కిరణ్ కుమార్, ఆల్వాల్ సొసైటీ డైరెక్టర్ మొగుళ్ల శ్రీనివాస్ రెడ్డి, సాయి తేజ డిగ్రీ కాలేజ్ ఇన్‌చార్జ్ రవి, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మన్నె బిక్షపతి, టి.ఆర్. రవీందర్ గౌడ్, భాను, చందర్, కత్తి భరత్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల అవగాహనే ప్రధాన ఆయుధమని, ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు.

## నూతన తాసిల్దార్ ను సన్మానించిన మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్



శామీర్ పేట,మేజర్ న్యూస్(జనవరి 03): మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి మండలం తాసిల్దారుగా పదవి బాధ్యతలు స్వీకరించిన మొహమ్మద్ గులాం ఇద్రిస్ ను శనివారం పొన్నాల్ మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

★ మూడు చింతల పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి 03): ఒదరూ కలిసికట్టుగా పనిచేసి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటికల గోపి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వార్డ్ కమిటీ లు వేశారు.ఈ కార్యక్రమంలో బండి జగన్నాథం,కిసరి నర్సిములు,గుర్రం బస్వా రెడ్డి, కటికల వైద్యనాథ్, మర్యాల వీరేషం గుప్తా, కొమ్ము లక్ష్మణ్,బండి రవి,బందెల యాదగిరి,కిసరి వెంకటేష్,సింగం భాస్కర్, వట్టెం భాస్కర్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ బాత్తుల శ్రీనివాస్ రెడ్డి



దౌల్తాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03): మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సైడ్ డ్రైనేజీ పనులను సర్పంచ్ బాత్తుల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించరు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామం లో ఎక్కడ కూడ రోడ్డు పైన మురుగు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.మండలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు వెంకట్రావు సహకారం తో దౌల్తాబాద్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతమని తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప ఉపసర్పంచ్ వలిగిరి సావిత్రమ్మ ఆశప్ప, మలే జగన్, గోపాల్, వార్డ్ సభ్యులు సూరారం సాయిలు, అక్రమ్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 03): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, సర్పంచ్ చంద్ర భూపాల్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను శుక్రవారం ముజాహిద్ పూర్ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, వార్డు సభ్యులు కృష్ణయ్య, శార్ఫుద్దీన్, భీమ్ భాస్కర్, స్థానిక నాయకులు చంద్రయ్య, అంబు తదితరులు ఉన్నారు.

# నర్సింంహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 03):బడంగ్ పేట్ మాజీ చైర్మన్ చిగురింత నరసింహ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు. ఈ మేరకు శనివారం జల్ పల్లి మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్న రవికుమార్, తుక్కుగూడ మాజీ సర్పంచ్ సుధాకర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# అభిమానానికి ఎల్లలు లేవని చాటిన ఉమ్మడి నల్లగొండ సర్పంచ్‌లు

★కరుడుగట్టిన కాంగ్రెస్ నేత మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్‌ను సత్కరించి అభిమానం చాటుకున్న మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల సర్పంచ్‌లు, కాంగ్రెస్ నేతలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 03): దశాబ్ధాల కాలంగా కరుడుగట్టిన కాంగ్రెస్ నేతగా నమ్మిన సిద్ధాంతం కొరకు అహర్నిషలు పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిని ఉమ్మడి నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలానికి చెందిన పలువురు సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు సత్కరించి అభిమానానికి ఎల్లలు లేవని నిరూపించారు. ఈ మేరకు శనివారం మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండలం చల్లవోనికుంట గ్రామపంచాయతి సర్పంచ్ నేనావత్ చందునాయక్, అదే మండలం రాందాస్‌తాండ సర్పంచ్‌లు చిట్టి శ్రీనివాస్, జానుతాండ మాజీ సర్పంచ్ సర్ధార్‌నాయక్, తావుర్యానాయక్, కాంగ్రెస్ నాయకులు మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చేరుకొని ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి మండలంలో కాంగ్రెస్ సర్పంచ్‌ల గెలుపుకు బికెఆర్ చేసిన కృషిని కొనియాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ధనార్జన, స్వలాభం కొరకు రాజకీయాలను మార్గంగా ఎంచుకుంటున్న నాయకులు ఉంటున్న ఈ రోజుల్లో దశాబ్ధాల కాలంగా సొంత ఆస్తులను ప్రజాభ్యుధయానికి వెచ్చిస్తూ నమ్ముకున్న పేదలకు అండగా ఉంటున్న భట్టు కిషన్‌రెడ్డి సేవానిరతిని వారు కీర్తించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మాడ్గుల మండలంలో 2026 సాధారణ ఎన్నికల్లో 33 గ్రామపంచాయతిలకు ఎన్నికలు జరుగగా 26 జి.పిలు కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్‌లు గెలుపొందగా నల్లవారిపల్లి గ్రామపంచాయతిలో ఉమ్మడి అభ్యర్థిగా గెలుపొందిన సర్పంచ్ కూడ కాంగ్రెస్‌లో కలిసినట్లు చెప్పారు. అంతేగాకుండ హైకోర్టు ఉత్తర్వులతో నలిచిన నర్సంపల్లి గ్రామపంచాయతి గ్రామపంచాయతికి ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా అక్కడ కూడ కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థినే సర్పంచ్‌గా గెలిపించుకుంటామని బికెఆర్ వివరించారు. అదేవిధంగా రాబోవు స్థానిక ఎన్నికల్లో సైతం జడ్‌పిటిసి, ఎంపిపి స్థానాలతో పాటు మెజార్టీ ఎంపిటిసి స్థానాలను కైవసం చేసుకొని మాడ్గుల మండలం కాంగ్రెస్‌కు కంచుకోట అని నిరూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# యూరియా నిల్వలు, విక్రయాలను ఈ పాస్‌లో నమోదు చేయాలి

– షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి



కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 03): యూరియా నిల్వలు, విక్రయాలను డీలర్లు ఈ పాస్‌లో నమోదు చేయాలని షాద్‌నగర్ వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కొందుర్గు, జిల్లేడ్-చౌదరిగూడ మండలాల డిలర్లకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ యూరియా అమ్మకాల కోసం డీలర్లు తప్పని సరిగా ప్రత్యేక రిజిస్టర్‌ను ఏర్పాటు చేయాలని, రెండు మండలాల్లో యూరియా నిల్వలు సంవృద్ధిగా ఉన్నాయని, యూరియా విషయంలో అనవసరంగా రైతుల్లో అపోహలు సృష్టించవద్దని అన్నారు. డీలర్లందరికి యూరియా కొనుగోలు, అమ్మకాలపై సాంకేతికంగా అవగాహన కల్పించారు. రైతులు తమ భూమి పట్టాదారు పాస్‌బుక్, ఆధార్ కార్డుల జిరాక్స్ ప్రతులను అందజేసి, యూరియాను కొనుగోలు చేయాలని సూచించారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి రాజేందర్‌రెడ్డి, రెండు మండలాల డీలర్లు పాల్గొన్నారు.

# రావిరాలను జోనుగా ఏర్పాటు చేయాలి : మాజీ చైర్మన్ మధుమోహన్




మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 03): రావిరాలను వార్డు ఆఫిసు తో పాటు జోనుగా ఏర్పాటు చేయాలని తుక్కగూడ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. శనివారం శంషాబాద్ జోనల్ కార్యాలయంలో కమిషనర్ చంద్రకళని డిప్యూటీ జోనల్ కమిషనర్ సుమన్‌లను కలసి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మాట్లాడుతూ... తుక్కుగూడను జిహెచ్‌ఎంసిలో విలీనమైనటువంటి 66వ వార్డు తుక్కుగూడగా 67వ మంకల్ గా ఏర్పాటు చేశారని, ఒకే రెవెన్యూలోని గ్రామాలకు వార్డు పేర్లు రెండు పెట్టడం పట్ల రావిరాల గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని రెవెన్యూపరంగా విభజన జరిగితే కచ్చితంగా రావిరాల పేరు ఒక వార్డు కేటాయించాలని, రావిరాల అవార్డుకి వార్డులో సర్కిల్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని రావిరాల గ్రామానికి ఒక సుదీర్ఘమైనటువంటి రెవెన్యూ కలిగి ఉండడం గ్రామానికి అనుసంధానంగా అవుటర్ రింగ్ రోడ్డు ఉండడం డిఫెన్స్ ఆర్‌సిఐ నుండి విశాలమైన రోడ్లు ఉండడం ప్రజల రాకపోకలకు అందుబాటులో ఉండటం వలన గ్రామానికి సర్కిల్ ఆఫీస్ ఏర్పాటుకు ప్రభుత్వ భవనం కూడా అందుబాటులో ఉందని, ప్రజలు డిమాండ్ చేస్తున్న విషయాన్ని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లమని అన్నారు. 67వ వార్డులో విలీనమైనటువంటి జన్నాయిగూడ గ్రామాన్ని 66 వార్డులో విలీనం చేయాలని జన్నాయిగూడ వాసులతో కలిసి జోనల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు. జిహెచ్‌ఎంసిలో కలిపినప్పటి నుంచి రావిరాలలోని ప్రజలు తీవ్ర మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నారని, మంచినీటి సమస్యని త్వరగా తీర్చాలని, గత పాలకవర్గం మున్సిపాలిటీ వ్యాప్తంగా తీర్మానం చేసిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజల సమస్యపై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ కార్య్రమంలో మాజీ వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి, కౌన్సిలర్ బోథ యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే మున్సిపాలిటీల అభివృద్ధి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 03)కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారుఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 4 వ వార్డు జంగారెడ్డి పల్లి గ్రామంలో శనివారం టీయుఎఫ్ఐడీసీ నిధులు 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ శంకర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిని కాంక్షించే కాంగ్రెస్ పార్టీకి త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో పట్టం కట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖాదర్ ఖాద్రి, రామచంద్రి, దుడ్డు సాయిలు, జంతుక శ్రీశైలం, జంగయ్య, దుడ్డు మల్లేష్, జంతుక యాదయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే ఆశయాలను సాదిద్దాం

–వివిధ సంఘాల సభ్యులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) : సావిత్రిబాయి పూలే ఆశయాలను సాదిద్దామని వివిధ సంఘాల సభ్యులు తెలిపారు. సావిత్రి బాయి పూలే 195వ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వివిధ సంఘాల సభ్యులు మాట్లాడుతూ.... భారతదేశపు తొలి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి, అంటరాని ప్రజలకు విద్యనందించిన మహానీయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. సమాజంలోని అంటరానితనానికి, అణచివేతకు, దోపిడికి గురైన ప్రజలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యనందించారన్నారు. వెనుకబడిన, అంటరాని ప్రజల విద్యనందించడం కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేశారన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, సమతా సైనిక్‌దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షులు రామస్వామి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంచందర్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, న్యాయవాదులు తెలుగు శ్రీనివాస్,చొక్కంపేట రవీందర్, నాయకులు ఖాలీం, బురాన్ నరేష్, బాల్‌రెడ్డి, గజ్జెల యాదయ్య, కావలి గణేష్, పోతురాజ్ నవీన్, బురాన్ సురేష్, నరేష్, మహేష్, తరుణ్, సున్నపు నర్సింలు, బన్ని, సురేందర్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా సావిత్రిబాయ్ పూలే జయంతి..



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 03): మణికొండ మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి పాల్గొని పలువురు ఉపాధ్యాయనిలకు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డలకు విద్యా ప్రధాత, మహిళా చైతన్యస్పూర్తి తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌మాస్టర్ ధశరథ్ నాయకులు శ్రీకాంత్ స్వామి, మాజీ కో అప్షన్ సభ్యులు జె.సిద్దప్ప, మాజీ సర్పంచ్ నరేష్, బి. రవికాంత్‌రెడ్డి, చిలుకూరి బీరప్ప, బి. శ్రీరాములు, రాజేశ్, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, వినోద్, లక్ష్మి శ్రీ, శివగంగతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్‌లో మాస్టర్ చెఫ్ కార్యక్రమం...



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 03 ) :పట్టణంలోని నారాయణ స్కూల్‌లో మాస్టర్ చెఫ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల విద్యార్థులు పలు రకాల తినుబండారాలను స్వీట్స్, వాల్ నట్స్, కేక్ వంటి అనేక రకాల పదార్థాలను తయారు చేసి స్టాల్స్‌లో ప్రదర్శించగా తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు తిను పదార్థాలను కొనుగోలు చేసి రుచి చేశారు. పాఠశాల ఏజిఎం వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపల్ మాధవి, ఏఓ శ్రీధర్, వైస్ ప్రిన్సిపల్ సంధ్య తదితరులు మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన పదార్థాలను తీసుకోవాలని, జంక్ ఫుడ్ జోలికి పోవద్దు అని పోషకాలతో కూడిన ఆహారపు ఆలవాట్లు మన జీవన శైలిని మెరుగుపరుస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృధం పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

## విద్యార్థులుపూలే అడుగుజాడల్లో నడవాలి : సర్పంచ్ శివ శంకర్




పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః సావిత్రిబాయి స్ఫూర్తితో ఎందరో టీచర్లు అయ్యారని సర్పంచ్ శివశంకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని కడుమూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. మహిళా ఉపాధ్యాయులను ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూర్వకాలంలో లకు సమానత్వం లేక వంటింటికే పరిమితం అయ్యే వారని అన్నారు. సావిత్రిబాయి స్ఫూర్తితో నేటి తరం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. పూలే ఆధునిక భారతదేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా పేదలకు ఎన్నో సేవలు చేశారని సూచించారు. ప్రతి ఒక్క మహిళ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ముందుకు అడుగులు వేయాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాట్లాడుతూ... అణగారిన బ్రతుకుల్లో విద్యా వెలుగులు నింపి స్వేచ్ఛగా బ్రతకడం నేర్పిన మహనీయురాలు పూలే అని కొనియాడారు. భర్త జ్యోతిరావు పూలే సహాయంతో చదువు నేర్చుకుని వెలివాడల పేదలకు విద్యా బోధనలు అందించారని అన్నారు. బహుజనుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా బాలికల కోసం పాఠశాలను ఏర్పాటు చేసి సమాజంలో అగ్రకులాల పెత్తనాన్ని కుక్కుటువేలతో పెకిలించి వేశారని వ్యాఖ్యానించారు. సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపడానికి కంకణం కట్టుకున్నారని అన్నారు. సతీసహగమనాన్ని రూపుమాపి వితంతు వివాహాలను ప్రోత్సహించారని గుర్తు చేశారు. కులాంతర, కుల నిర్మూలన లాంటి సామాజిక దురాచారాలపై ఎదురెడ్డి పోరాడారని అన్నారు. సావిత్రిబాయి పూలే ధైర్యసహసాలతో చిన్నారి విద్యార్థిని విద్యార్థులు ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేందర్, వితరణ దాత మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు అనూష, హరీష్ బాబు, మాజీ ఎంపిటిసి పద్మమ్మ పోచయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీనివాస్, మల్లేష్, సంగమ్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ తగాదాలలో ఇరువర్గాల దాడి

## 8 మంది రిమాండ్ : ఎస్ఐ భరత్ రెడ్డి

పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 03)ః భూ తగాదాలతో పొలం వద్ద ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటనలో పలువురిని శనివారం రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై భరత్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పూడూర్ మండల పరిధిలోని కంకల్ గ్రామానికి చెందిన పట్లోళ్ల నవీన్ రెడ్డి సోదరులతో కలిసి పొలం వద్ద పనులు చేస్తుండగా, అదే గ్రామానికి చెందిన చింతకింది యాదయ్య, శ్రీకాంత్, శ్రీనివాసు లు మరికొంత మందితో కలిసి కర్రలతో దాడి చేసినట్టు తెలిపారు. బాధితుడు నవీన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు.

## మండల కేంద్రంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి




యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03)ఃమండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆడపిల్ల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో మహిళా అభిఉన్నతి కోసం విశేషంగా కృషి చేసిన సామజిక ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారిని సమర్పించుకుంటూ..జాతీయ మహిళా ఉపాధ్యాయులు దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న ఈ సందర్భంగా సర్పంచ్ సి ఎచ్ శివయ్య మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్య, వైద్యం తదితర రంగాలలో పాటు రాజకీయ రంగంలో కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్శోభ రాజురెడ్డి, జిల్లా మాజీ కో అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప వికారాబాద్ కేవీపీస్ జిల్లా కార్యదర్శి ఉప్పలి మల్కాయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోల్ నాగయ్య, సహాయ కార్యదర్శి గొల్ల చందు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, పట్టా లాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ

## కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు సమావేశం

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 03)ః ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు...మందకృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక పోరాటాలు చేసి మాదిగ అమరవీరులు తమ ప్రాణాలు సైతం అర్పించి, మాదిగ, మరియు ఉప కులాలకు రావాల్సిన న్యాయమైన వాట విద్య, ఉద్యోగ, రాజకీయ, సమాన హక్కుల కోసం 30సం రాల పోరాడి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమస్యను పరిష్కారం చేసుకున్నామని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ఎలాంటి ఉద్యమానికైనా ఎమ్మార్పీఎస్ నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాములు మాదిగ, గండీడ్ మండల అధ్యక్షుడు వెంకట్రాములు, ఎమ్మార్పీఎస్ ఉప అధ్యక్షుడు మోగులయ్య మదిగ, నాయకులు



తుప్పలి వెంకటేశం మాదిగ, గుండుమల్లు నర్సింలు, నాగని బిచ్చన్న మాదిగ, శివాని చుక్కయ్య మాదిగ, రామన్న మాదిగ, శివాని వెంకట్ మాదిగ, సలేటి చిన్నయ్యా మాదిగ, శివాని లక్మన్ మాదిగ, పిరంపల్లి బక్కని శ్రీనివాస్ మాదిగ తదితరులు ఉన్నారు.

# జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణి రమేష్ గౌడ్‌కు సన్మానం



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 03)ః మండలం పరిధిలోని అగ్గనూర్ గ్రామంలో ఓం శ్రీ వీరధర్మజ పరబ్రహ్మణే నమః శ్రీ మాణికేశ్వరి మాత దత్త అశ్రమంలో మంగళహారతి అన్నదానం యజ్ఞం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నూతన సర్పంచ్ జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణి రమేష్ గౌడ్ అగ్గనూర్ ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్య కు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణిరమేష్ గౌడ్ మాట్లాడుతూ...మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని తప్పనిసరిగా పెంపొందించాలన్నారు అమ్మవారి ఆశీస్సులతో తాండూరు నియోజకవర్గం అన్ని రంగాలలో సుభిక్షంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, దస్తప్ప అనంత్ రెడ్డి అంజిలప్ప శరణయ్య గౌడ్ ప్రకాష్ అగ్గనూర్ గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాలు మహిళా సాధికారతకు దిశానిర్దేశం : డీఈఓ విజయకుమారి

## ★ కలెక్టరేట్ లో మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 03)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశపు మందిరంలో శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 13 మంది మహిళా ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ. విజయకుమారి అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించి, విద్యారంగంలో వారు అందిస్తున్న సేవలను ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా డీఈఓ ఐ. విజయకుమారి మాట్లాడుతూ... బాలికల విద్య కోసం తొలి అడుగులు వేసిన సావిత్రిబాయి పూలే నేటి తరాలకు ఆదర్శమని తెలిపారు. మహిళలకు విద్య అందినప్పుడే సమాజంలో సమానత్వం, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని, సావిత్రిబాయి పూలే ఆశయాలను విద్యార్థుల్లో నాటే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆమె పేర్కొన్నారు. బాలికల విద్య, మహిళా సాధికారత కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని వక్తలు కొనియాడారు. ఆమె ఎదుర్కొన్న సామాజిక అవరోధాలను అధిగమిస్తూ సాధించిన ఘనతలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిణి టి. ఝాన్సీ రాణి, జిల్లా బాల, బాలికల అభివృద్ధి అధికారితో పాటు జిల్లాస్థాయి వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సావిత్రిబాయి పూలే బాలికల చదువుపట్ల చూపిన అంకితభావం, ఆమె సాధించిన ఘనతలను విశ్లేషిస్తూ, ఆమె ఆశయాలను నేటి సమాజంలో అమలు చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే చూపిన మార్గం తమకు నిరంతర ప్రేరణనిస్తోందని, విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమని స్పష్టం చేశారు.

# నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటాం



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 03)ః నిరుపేద కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కిష్టమ్మ మృతి చెందింది విషయం తెలుసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలు నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య, గ్రామ అధ్యక్షులు కుక్కల హనుమత్, గౌరవ అధ్యక్షులు కావలి హనుమంతు, డీలర్ లక్ష్మయ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 03)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని మహిళల అభ్యున్నతికి కృషిచేసిన దేశ తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పలువురు మాట్లాడారు.. కుల మతాలకు అతీతంగా మహిళలు విద్యారంగంలో రాణించడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి మాలే కృష్ణయ్య, కాంగ్రెస్ జిల్లా యువ నాయకులకు కుమ్మరి స్వామి, దళిత సంఘాల ప్రధాన కార్యదర్శి గుండుమళ్ళ నర్సింలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ తుప్పలి వెంకటేశం, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్రాముల్యు, కోశాధికారి శివని చుక్కయ్య, కనకం బచ్చయ్య, రామన్న మాదిగ, నాగని బిచ్చయ్య, గోపాల్ నాయక్, దుల్లకాడి మొగులయ్య, బక్కని రాములు, మోరగల కృష్ణ, గ్రామ కార్యదర్శి శివ్వని వెంకటయ్య, కర్రే విష్ణు, గండేడ్ అధ్యక్షులు వెంకటరాములు, ఎల్లయ్య, దండు వెంకట్, శివని శ్రీనివాస్, కర్రే జాన్ని, బక్కని శ్రీనివాస్, ప్రభాకర్, శివని నర్సిములు, సాలెటి చిన్నయ్య, వెంకటేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి భాయి పూలే ఆశయాలు తరతరాలకు మార్గదర్శకం

## జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఘనంగా 195వ జయంతి వేడుకలు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 03)ః మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు, ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే 195వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎస్సీ సెల్ అధ్యక్షుడు పానుగంటి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలితో పాటు ఉపాధ్యాయురాలు మంజుల సహా పలువురు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సుమారు రెండు శతాబ్దాల క్రితమే మహిళలకు విద్య అవసరమని సమాజానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి సావిత్రి భాయి పూలే అని కొనియాడారు. అనేక అవమానాలు, కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా 52 పాఠశాలలను స్థాపించి మహిళా విద్యకు బాటలు వేసిన దూరదృష్టి ఆమెదని గుర్తు చేశారు. 1846లో దేశంలో ప్లేగు వ్యాధి ప్రబలిన సమయంలో రోగులను అక్కున చేర్చుకుని ఎంతో మంది ప్రాణాలు కాపాడిన మానవతామూర్తిగా ఆమె చరిత్రలో నిలిచారని తెలిపారు. మహిళలకు జ్ఞానం పంచి సమాజ మార్పుకు దోహదం చేసిన ఆమె సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించగా, విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఏ?బ్లాక్ అధ్యక్షుడు పానుగంటి మహేష్, మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామన్నగారి రాఘవేందర్ గౌడ్, పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, రామన్నగారి మణికంఠ గౌడ్, కౌడే మహేష్, ప్రేమలత, లక్ష్మణ్ రావు, లవంగు రాకేష్, దండు శ్రీకాంత్ గౌడ్, గుండా శ్రీధర్, వంజరి సన్నీ కుమార్, అనిల్ కుమార్, కటికే వినయ్, రంజిత్ రెడ్డి, ఎర్ర విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణ మ్యాపింగ్ 70 శాతం పూర్తి చేయాలి

▶▶ 2002- 2025 జాబితాల అనుసంధానంలో వేగం పెంచాలిః రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

▶▶ నిర్దేశిత లక్ష్యాలు తప్పకుండా పూర్తి చేస్తాం: జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 03)ః ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002 నుంచి ఉన్న ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా కనీసం 70 శాతం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎఆర్ఓలు, ఈఆర్ఒలకు ఆదేశించారు. శనివారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ... మ్యాపింగ్ ప్రక్రియలో రోజుకు బిఎల్ఓలకు 30 నుంచి 40, సూపర్‌వైజర్లకు 300 నుంచి 400, ఏఈఆర్ఒలకు 3,000 నుంచి 4,000, ఈఆర్ఒలకు 30,000 నుంచి 40,000 వరకు లక్ష్యాలు నిర్దేశించి పూర్తి చేయించేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో క్షేత్రస్థాయి తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందిగా, వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అవసరమైన చోట



రాజకీయ పార్టీల సహకారంతో అదనపు సిబ్బంది, కంప్యూటర్లను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రతి నియోజకవర్గం నుంచి ఈఆర్ఒలతో మ్యాపింగ్ ప్రక్రియ ఎలా కొనసాగుతోందో, ఎదురవుతున్న సమస్యలేమిటో అడిగి తెలుసుకున్నారు. ఏ విధమైన సహాయం, సలహాలకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనలను తప్పకుండా అమలు చేసి ఓటరు జాబితా సవరణ మ్యాపింగ్ లక్ష్యాలను గడువులోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

# సుద్ధపల్లి ప్రజాసమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కసిరెడ్డి హామి

★సుద్ధపల్లి సర్పంచ్ గజ్జె స్వాతి సత్యంగౌడ్, మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 03): గ్రామాభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి సూధిని రాంరెడ్డిని కలిసి విన్నపించినట్లు మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామ సర్పంచ్ గజ్జ స్వాతిసత్యంగౌడ్, మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మలు తెలిపారు. సుద్ధపల్లి మాజీ ఉపసర్పంచ్, పంచాయతి పాలకవర్గసభ్యులు, నాయకులతో కలిసి శనివారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం సుద్ధపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు వివరించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సుద్ధపల్లి గ్రామం నుండి మురుగునీటిని గ్రామ సమీపంలోని వాగులోకి చేర్చేలా అండర్ డ్రైనేజీ నిర్మాణానికి, అదేవిధంగా గ్రామంలో నివాస గృహాలపై నుండి ఉన్న విద్యుత్ వైర్లను గ్రామ సమీపంలోని బహిరంగ ప్రదేశంలోకి మార్చేలా ఇండ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరేచోట ఏర్పాటుచేసేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి విన్నపించడం జరిగిందని సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు వివరించారు. తమ విన్నపానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి సంబంధితశాఖల అధికారులతో మాట్లాడి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టనున్నట్లు హామి ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, సుద్ధపల్లి మాజీ ఉపసర్పంచ్ కొప్పుల శేఖర్‌గౌడ్, రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటి ఎస్సీసెల్ వర్కింగ్‌ప్రెసిడెంట్ జింకల భాస్కర్, సుద్ధపల్లి నాయకులు నకినమోని రాములు, పందుల సురేష్‌గౌడ్, పందుల మల్లేష్‌గౌడ్, సురేష్‌గౌడ్, గజ్జ గణేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నట్లు సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు వివరించారు.



# నవీన ఆదర్శలో సావిత్రిబాయి పూలే జయంతి



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 3): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వివిధ అభివృద్ధి పనులు, పౌర సమస్యలపై ఎం.పి. ని కలిసిన నాయకులు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 03)ః పలు సమస్యలు, అభివృద్ధి పనులపై చర్చించడానికి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని సినియర్ బిజెపి నాయకులు మరియు మాజీ మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయో జిహెచ్ఎంసి ఎన్నికల సలహాలు, పార్టీ కార్యాక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, అదే సమయంలో గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మోసం చేసాయో గడప గడపకు తెలియజేసి బిజెపి పార్టీ ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను గురించి తెలియజేయాలని అన్నారు. రక్షణశాఖ కారణంగా మూసేసిన చాలా కాలాంగా పెండింగ్‌లో ఉన్న అల్కాపూర్ టౌన్‌షిప్ ఓ ఆర్ ఆర్ లింక్‌రోడ్డు సమస్య సమావేశంలో ప్రధాన చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు బిజెపి డివిజన్ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినోద్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌స్వామి, మాజీ కో అప్షన్ సభ్యులు సిద్దప్ప, సినియర్ నాయకులు బీరప్ప, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్, చిరంజీత్‌గోష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



గండిపేట్, మేజర్ న్యూస్ (జనవరి 03 ) బండ్లగూడ జాగిర్ సర్కిల్ పద్మశాలి సంఘం 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన సంఘం అధ్యక్షుడు అంకం శ్రీనివాస్ నేత. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...

**- మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి - ప్రతి ఒక్క విద్యార్థి మహనీయుల బాటలో నడవాలి**

**-పాఠశాలకు ఏ అవసరమున్న అందుబాటులో ఉంటా : తొల్కట్ట సర్పంచ్ రజిత రవీందర్**





మొయినాబాద్ మేజర్ న్యూస్( జనవరి 3 )సంఘసంస్కర్త గా ఆడపిల్లల హక్కులే మానవ హక్కులని నినదించి అందరిలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని అనంత నారీ చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తోల్కట్ట గ్రామ సర్పంచ్ మొంద్ర రజిత రవీందర్ విచ్చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి ఆడపిల్లలందరూ సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని సర్వతోముఖాభివృద్ధిని సాధించాలంటే విద్య ఒకటే మార్గం అని తెలిపారు. ఎన్ని అవమానాలు ఎదురైనా సావిత్రిబాయి పూలే తాను అనుకున్న లక్ష్యం ఏదైతే ఉందో ఆడపిల్లల చదువు అభివృద్ధి తను సాధించి చూపించారని తన జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి నేటి పిల్లలందరూ కూడా చదువుపై శ్రద్ధ వహించాలని ఆనాడు సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఆడపిల్లల కోసం మొదటి పాఠశాలను స్థాపించారని, జ్యోతిబాపూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక చైతన్యం కోసం పని చేశారని తెలిపారు ఆడపిల్లల చదువు, వితంతు పునర్వివాహాలు దినజనులకు ఆపన్న హస్తం అందిస్తూ.. ప్లేగు వ్యాధి సోకిన సందర్భంలో ఎంతో మందికి సేవ చేస్తూ ఎందరికోస్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా అనంత నారీ చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చేవెళ్ల మంగలి వెంకటేష్ కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు గారు ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత రవీందర్ మరియు తోల్కట్ట గ్రామ ఉప సర్పంచ్ మహమ్మద్ ఇనాయత్ , గ్రామ వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు వాణి సక్కుబాయి, మల్లారెడ్డి, రవీందర్ జి,విఠలయ్య, అమృత, విజయలక్ష్మి,రాజ్ కుమార్ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం విద్యార్థులకు స్వీట్స్ అందజేశారు.

# ఓటు చోరీ అంటూ దేశాన్ని అయోమయానికి గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రచారం

**-ఆధారాలు చూపలేక తప్పుడు ఆరోపణలు... బీజేపీ నేత కొలన్ శంకర్ రెడ్డి విమర్శ**

**-మహేశ్వరం నియోజకవర్గంలో అసలు నిజం ఇదే.. -డబ్బు- మద్యం రాజకీయాలకు ప్రజలే సమాధానం**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 03): దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ, బీజేపీఎన్డీఏ ప్రభుత్వంపై “ఓటు చోరీ” అంటూ నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తోందని భారతీయ జనతా పార్టీ నేత, రాష్ట్ర నాయకుడు కొలన్ శంకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రచారం పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడినదని ఆయన స్పష్టం చేశారు. జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్ బడంగ్ పేట్ సర్కిల్ మీర్ పేట్ డివిజన్లో మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటు చోరీపై ఆరోపణలు తగవని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటు చోరీపై చేస్తున్న వారు న్యాయస్థానాలు అడుగుతున్న ఆధారాలను ఇప్పటివరకు చూపలేకపోయారని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా స్పష్టంగా “అలాంటి అక్రమాలు జరిగాయని చెప్పాలంటే ఆధారాలు చూపాలి” అని ప్రకటించిందని గుర్తుచేశారు. గత పది సంవత్సరాలుగా ఒక్క స్పష్టమైన ఆధారాన్ని కూడ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, నాయకులు చూపలేకపోయింరాని అన్నారు.
అది భాగంగా
మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని పాత బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రాంతాల్లో గత పదేళ్లుగా కాంగ్రెస్, బిఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) పార్టీలే ఓటు అక్రమాలకు పాల్పడ్డాయన్న ఆరోపణలు ప్రజల మధ్య బహిరంగంగానే ఉన్నాయని శంకర్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేలు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు స్థాయిలో అనైతిక మార్గాల్లో గెలిచిన చరిత్ర వీరిదేనని విమర్శించారు.హైదరాబాద్ చుట్టుపక్కల బస్తీల్లో అర్హత లేని ఓట్ల నమోదు చేసి, ఎన్నికల సమయంలో ఆ ఓట్లలకు రవాణా సౌకర్యాలు కల్పించి ఓటర్లను నేరుగా పోలింగ్ బూత్‌లకు తరలించడం, దొంగ ఓట్లతో గెలవడం వంటి విషయాలు అప్పట్లో బహిరంగ రహస్యాలేనని ఆయన పేర్కొన్నారు.ఇతరులపై ఆరోపణలు స్వయంకృత దోషాల నుంచి తప్పించుకునే యత్నం చేస్తున్నారన్నారు. దేశ
ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఓటు చోరీ ఆరోపణలు చేయడం ఆకాశంపై రాయి వేసి, తిరిగి కింద పడుతుందేమోనని భయపడటంతో సమానం అని శంకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. స్వయంగా అక్రమాలకు పాల్పడినవారే ఇతరులపై నిందలు మోపడం సమాజం అంగీకరించదని హెచ్చరించారు.రాజ్యాంగ విలువలకు తూట్లు పెడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నాయని, డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ ఆత్మను వక్రీకరిస్తున్నాయని బీజేపీ ఆరోపించిందిని తెలిపారు. ఒక పార్టీలో గెలిచి, అధికారం కోసం మరొక పార్టీలో చేరి పదవులు అనుభవించడం రాజకీయ నైతికతకు పూర్తి విరుద్ధమని అన్నారు.డబ్బు.. మద్యం ద్వారా ఓటు వజ్రాయుధాన్ని బలహీన
పరచాలనుకునే నాయకులకు ప్రజలే గట్టి బుద్ధి చెప్పాలని శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటు చోరీ ఆరోపణలు కాదు, నిజాయితీ రాజకీయాలే దేశాన్ని ముందుకు తీసుకెళ్తాయి, అని అన్నారు.ఈ అంశాలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికే కాంగ్రెస్‌బీఆర్ఎస్ పార్టీలకు తగిన సమాధానం చెబుతూనే ఉన్నారని బీజేపీ స్పష్టం చేస్తూ, సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి యావత్ ప్రజలందరికీ సత్యాలు గ్రహించగలరని విజ్ఞప్తి చేశారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**విద్యా సంస్థల అభివృద్ధికి మహిళా ఉపాధ్యాయులే వెన్నుముక.. యాజమాన్యం**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 03):బడంగ్‌పేట్‌లోని లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను లార్డ్స్ విద్యా సంస్థల యాజమాన్యం ఘనంగా అభినందించింది.ఈ కార్యక్రమంలో లార్డ్స్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఇంతింతైవటుడింతై అన్న చందంగా ఒక్క బ్రాంచ్ నుంచి అనేక శాఖలుగా అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతున్న లార్డ్స్ విద్యా సంస్థలకు మహిళా ఉపాధ్యాయులే వెన్నుముక లాంటివారు, అని అన్నారు. మహిళా ఉపాధ్యాయుల కృషి, అంకితభావమే విద్యా సంస్థల విజయానికిమూలాధారమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ పాఠశాల ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు తమపై చూపిన గౌరవానికి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం

**మల్లారెడ్డి గూడ సర్పంచ్ అమీర్పేట్ సబిత గోవర్ధన్ రెడ్డి**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 03)అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ధ్యేయమని మల్లారెడ్డి గూడ సర్పంచ్ అమీర్పేట్ సబిత గోవర్ధన్ రెడ్డి. శనివారం షాబాద్ మండల పరిధిలోని మల్లారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి వేగం పెరిగిందన్నారు. అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, ఆరోగ్యశ్రీ సేవలు, పొందుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. గ్రామంలో కూడా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఐసిడిఎస్ సూపర్వైజర్ సృజన, పంచాయతీ కార్యదర్శి దీప లత, ఉప సర్పంచ్ మాణిక్యం, వార్డు మెంబర్లు పెద్దేటి జంగయ్య, ఒగ్గు బాలరాజ్ ,దివ్య ,జ్యోతి, సి సి బాలరాజ్, వివో జ్యోతి, అంగన్వాడి టీచర్ పద్మ గ్రామస్తులు రాజలింగం గౌడ్, అనంత రెడ్డి ,నరసింహులు, మిట్టు ,చంద్రయ్య ,లక్ష్మమ్మ, సువర్ణ ,అంజమ్మ ,సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల బడంగ్‌పేట్‌లో సావిత్రిబాయి పులే జయంతి వేడుకలు

**మహిళా విద్య, సామాజిక సమానత్వానికి ఆమె చేసిన సేవలు స్ఫూర్తిదాయకం**



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 03):బడంగ్‌పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, లోని ఎన్ఎస్ఎస్ యూనిట్ మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో మహనీయ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పులే జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా. చి. ప్రసాద్ మార్గదర్శకత్వంలో, ఉపప్రిన్సిపాల్ డా. ఎన్. రాజ్‌కుమార్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళా విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పులే చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు.సావిత్రిబాయి సేవలపై అధ్యాపకుల ప్రసంగాలు ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. చి. వెంకటరెడ్డి మరియు మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. ఎన్. జ్యోతి సమన్వయకర్తలుగా వ్యవహరించారు.అధ్యాపకులు వాణిజ్యశాస్త్రం వాళ్లు డాక్టర్ రామ్ రాజ్, నరసింహ, రోహిత్, తెలుగు విభాగం వాళ్లు విజయశ్రీ, సుస్మిత, రాజకీయ శాస్త్రం డా. రేవతి, ఇంగ్లీష్ విభాగం డా. కిరణ్మయి, భౌతిక శాస్త్రంతో పాటు చరిత్ర విభాగం డా. వెంకన్న, సావిత్రిబాయి పులే జీవితం, ఆమె చేపట్టిన సామాజిక సంస్కరణలు, మహిళా సాధికారత ఉద్యమాలపై విశదంగా ప్రసంగించారు.అలాగే ఇంగ్లీష్ విభాగానికి చెందిన సురేందర్, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన సురేష్ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారం అందించారు.పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహిళా విద్య ప్రాధాన్యత, సమానత్వ విలువలు నేటి సమాజానికి ఎంత అవసరమో ఈ కార్యక్రమం ద్వారా మరింత స్పష్టమైందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## రైతులు ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలి : వ్యవసాయ అధికారి అనురాధ

మొయినాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 3 ) ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని మండల వ్యవసాయాధి కారి అనురాధ విజ్ఞప్తి చేశారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సమావేశం నిర్వహించరు , ఫర్టిలైజర్స్ డీలర్స్ షాపుల తనిఖీ చేశారు. అనంతరం యూరియా నిల్వలపై పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండలంలో రైతులు వారి సాగు పురోగతిని బట్టి యూరియా యాజమాన్యం తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు 160 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ జరిగిందని తెలిపారు. మిగిలిన స్టాక్ వివరాలను కూడా సమీక్షించామని పేర్కొన్నారు.అలాగే గోదాములు, షాపుల్లో నిల్వలు పరిశీలించి, ధరల పట్టికలను తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, ఎంఆర్పీకి మించి ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు యూరియా అవసరమున్న రైతులు పట్టాదారు పాసు బుక్కు ఆధార్ కార్డు తీసుకొని పొలంలో సాగు చేస్తున్న వివరాలు వెల్లడించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో మనోహర్ రెడ్డి ఫర్టిలైజర్ డీలర్లు బాల్ రెడ్డి ప్రతాప్ గౌడ్ రామకృష్ణారెడ్డి హరీశ్వర్ రెడ్డి రాజు మల్లేష్ సొసైటీ సిబ్బంది శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ ( జనవరి 03 ) : ట్రాఫిక్ రూల్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని షాద్‌నగర్ ఎంవీఐ వాసు అన్నారు. శనివారం పట్టణంలోని కుంటబడి హైస్కూల్‌లో రోడ్డు భద్రతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి మనోహర్, రోడ్డు రవాణ శాఖ అధికారులు హజరై విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, హెల్మెంట్, సీట్ బె ల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తల్లిదండ్రులకు ట్రాఫిక్ నియమాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, రోడ్డు రవాణాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల విద్యాభివృద్దికి పాఠశాలను స్థాపించిన సావిత్రిబాయిపూలే : సర్పంచ్ సరికొండ పాండు



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 03 ): స్త్రీల విద్యాభివృద్దికి పాఠశాలను నెలకొల్పిన ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని సర్పంచ్ సరికొండ పాండు అన్నారు.సావిత్రిబాయిపూలే 195 జయంతిని పురస్కరించుకుని శనివారం కందుకూరు పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళర్పించారు.ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..... భారత దేశంలో భవిష్యత్ తరాలకు అవరోధంగా ఏర్పడబోయే సామాజిక రుగ్మతలను ఆనాడే పసిగట్టిన శక్తివంతమైన చైతన్య మహిళ సావిత్రిబాయిపూలే అని కొనియాడారు. ఇల్లాలి చదవు ఇంటికే కాదు, దేశానికి కూడ వెలుగని నినదించిన పూలే ఆధునిక భారత దేశానికి జ్ఞానజ్యోతి అని అన్నారు. బాలికల చదవుకోసం పాఠశాలను స్థాపించి తొలి ఉపాధ్యాయిని కీర్తింపబడిందన్నారు. తన భర్త జ్యోతిరావుపూలేతో కలిసి సాంఘిక సేవాకార్యాక్రమలలో పాల్గొంటూ 'మహిళా సేవా మండలి' స్థాపించిన మహిళా చైతన్యమూర్తి అని అన్నారు. విద్యార్థులు సావిత్రిబాయిపూలే చరిత్రను తెలుసుకోవాలని సూచించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంజయ్యతో కలసి మహిళా ఉపాధ్యాయులు కాంచన, సుమిత్ర,శ్రీదేవి, వినోదిని, మల్లీశ్వరీ, చంద్రకళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సౌడపు మమత వెంకటేష్ గౌడ్, ఉపాధ్యాయులు మల్లిఖార్జున రావు, గోపాల్, జైపాల్, దస్తగిరి,శ్రీశైలం, వార్డు సభ్యులు నిమ్మ రాజశేఖర్‌రెడ్డి, మోటి రమేష్, కందడి నర్సింహ, ఎడ్ల శ్రీలక్ష్మీకృష్ణ, బీసీ సెల్ అధ్యక్షులు సరికొండ జగన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రశాంత్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు గాదే కుమార్, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు ఆలేటి ప్రభాకర్, సీనియర్ నాయకులు సరికొండ జగన్, శ్రీశైలం,బంటారం శ్రీనివాస్, ఎండి ఫయాజ్,యూత్ టౌన్ ప్రెసిడెంట్ సల్మాన్, రాజు, గాండ్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయిపూలేకు ఆర్కపల్లి సర్పంచ్ ఘన నివాళి




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 03): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయిపూలే 195వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి భానుశ్రీ, ఉపసర్పంచ్ తోలు రవీందర్, పంచాయతి పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా చదువుల తల్లి సావిత్రిబాయిపూలె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి మాట్లాడుతూ అసమానతలు, అణిచివేతల నుండి అట్టడుగువర్గాలకు విముక్తి కొరకు, సమాజంలో వారి వెనుకబాటుతనానికి కారణం విద్యలేకపోవడమేనని చాటి అక్షరాస్యత పెంపుకు కృషిచేసిన గొప్ప సంస్కర్త సావిత్రిబాయి పూలె అని కొనియాడారు. అనేక ఆటుపోట్లను అధిగమించి తన భర్త మహత్మా జ్యోతిబాపూలె అడుగుజాడల్లో ముందుకు సాగి అణగారినవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డ సావిత్రిబాయి పూలె స్పూర్తితో మహిళలంతా విద్యా, ఉద్యోగ, సామాజిక, రాజకీయ రంగాల్లో మరింత పరిణితి సాధించాలని సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి భానుశ్రీ, ఉప సర్పంచ్ తోలు రవీందర్, 1వ వార్డుసభ్యులు బండ శ్రీశైలం, 2వ వార్డుసభ్యులు మురుపోజు లక్ష్మణాచారి, 4వ వార్డుసభ్యులు షేక్ జానీ, 7వ వార్డుసభ్యులు సీత శివ, 8వ వార్డుసభ్యులు ఆదిమల్ల సుహాసిని శివ, మాజీ వార్డుసభ్యులు సీత బిక్కయ్య, గ్రామస్థులు, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి...

### –బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) ః మహిళలకు విద్యాబుద్దులు నేర్పి వారిలో చైతన్యం కల్పించిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, ఆమె ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు కృషి చేయాలని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు.సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం చేవెళ్లలోని బాలికల ఉన్నత పాఠశాలలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిని సావిత్రిబాయి పూలే అని అన్నారు. సావిత్రి బాయి పూలే తన జీవితాన్ని మహిళల హక్కుల కోసం, బాలికల విద్య కోసం, సామాజిక దురాచారాలను రూపుమాపడం కోసం అంకితం చేసిందని కొనియాడారు. సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల మాజీ అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, నాయకులు గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్ తదితరులు ఉన్నారు.

**సావిత్రిబాయి సేవలు చిరస్మరణీయంః ఎంఈవో సయ్యద్ అక్బర్**

సావిత్రిబాయి సేవలు చిరస్మరణీయమని శంకర్‌పల్లి మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్ అన్నారు. సావిత్రిబాయిపూలే 195వ జయంతి సందర్భంగా చేవెళ్లలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో చదువుకున్న వారందరికి సావిత్రిబాయి స్పూర్తిదాయకమని కొనియడారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మహ్మద్ అక్బర్, సీపీఎస్ ఎంప్లాయి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ తాహేర్ అలీ, విద్యార్థులు ఉన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా మునుగోడు వైన్ పాలసీ అమలు చేయాలి

### –బీజేపీ జిల్లా యువనాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 3) ః తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మునుగోడు కఠినమైన వైన్ పాలసీ అమలు చేయాలని బీజేపీ జిల్లా యువనాయకులు డా. మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... మద్యం అధికంగా విక్రయిం చామంటూ రాష్ట ప్రభుత్వం సంకలు బాధుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మునుగోడులో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కఠినమైన వైన్ పాలసీ తీసుకొచ్చారన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణకు సంబంధించి అమలు చేస్తున్న కఠినమైన వైన్ పాలసీ నిర్ణయాలను స్వాగతిస్తున్నట్లు, వైన్ దుకాణాలు గ్రామ పరిమితుల వెలుపల ఉండాలన్నారు. పర్మిట్ రూములు లేదా ఆన్–సైట్ త్రాగుబాట్ల ప్రాంతాలు ఉండకూడదన్నారు. అనుమతులు లేకుండా ఉన్న బెల్ట్ షాపులకు సరఫరా చేయకూడదని తెలిపారు. మద్యం విక్రయాలు నిర్దిష్ట సమయాల్లో మాత్రమే జరగాలన్నారు. ధరలు పెంచి విక్రయాలను జరిపి మోసగించే సిండికేట్లపై కఠిన చర్యలు వంటి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ప్రజారోగ్యం, సామాజిక సంక్షేమం దృష్ట్యా అత్యంత అవసరమన్నారు. ఈ విధానాల అమలుతో యువత మద్యానికి బానిసలు కాకుండా ఉంటారని, కుటుంబాల ఆర్థికస్థితి మెరుగుపడుతుందని చెప్పారు. మహిళలు ఎదుర్కొనే మద్యపాన దుష్ప్రభావాలు గణనీయంగా తగ్గుతాయన్నారు. ఆదాయం లక్ష్యమే కాకుండా సమాజ శ్రేయస్సును ప్రధాన ఉద్దేశ్యంగా తీసుకుని మునుగోడు ఎమ్మెల్యే చేపట్టిన ఈ నిర్ణయాలు ప్రశంసనీయమన్నారు. మునుగోడు నియోజకవర్గంలో అమలు చేస్తున్న ఈవైన్ పాలసీని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఒకే విధంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువత, సంక్షేమం, ప్రజారోగ్యం, బాధ్యతాయుత పాలనకు దోహదపడే ప్రతి నిర్ణయానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సమాజంలో క్రమశిక్షణ, ప్రజారోగ్యం, దీర్ఘకాలిక అభివృద్ధికి తోడ్పడే విధానాలకు బీజేపీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

## బిజెపి పాలనలో మునిసిపాలిటీ అభివృద్ధి కుంటు

– సొంత నిధులతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ – బిఆర్ఎస్ తోనే మున్సిపాలిటీ అభివృద్ధి – ఎన్నికలలో బిఆర్ఎస్ ను గెలిపించి అభివృద్ధికి అండగా నిలవండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 03) ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పాలనతో పూర్తిగా కుంటుపడి కాలనీలు కంపు గా మారాయని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆరోపించారు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వ వార్డులలో ఆయన బస్తి బాట నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం గుట్ట కాలనీలోని డంపింగ్ యార్డు ను పరిశీలించారు. శాంతి నగర్ కాలనీలో ప్రజల వినతి మేరకు సొంత నిధులతో నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ కి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ బిజెపి పాలకుల నిర్లక్ష్యంతో ఆమనగల్లు అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉందని మునిసిపాలిటీ లోని మురుగు కాలువలు, రోడ్లు, త్రాగునీరు, ప్రజల మౌలిక వసతులు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసింది తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే మున్సిపాలిటీ లు అభివృద్ధి చెందాయని ఆయన వివరించారు. మున్సిపాలిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి తన సొంత నిధులు వెచ్చించి పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. బిఆర్ఎస్ తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సాధ్యమని అందుకోసం త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు బిఆర్ఎస్ కు అండగా నిలిచి పట్టం కట్టి అభివృద్ధికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో నాయకులు సయ్యద్ ఖలీల్, వసుపుల సాయిలు, నాగిల్ల జగన్, గణేష్, రఘు, కిషోర్, రమేష్ , జ్యోతయ్య, కిరణ్, యాదయ్య, వెంకటేష్, శివకుమార్, రమేష్, ఆంజనేయులు, పంతు నాయక్, శ్రీకాంత్ నాయక్, ముజాహిద్, సత్తార్, రాములు, అప్రోచ్, శంకర్ నాయక్, శివ, లలితమ్మ, విమలమ్మ, రమేష్ నాయక్, మహేష్, యాదగిరి, దేవేందర్ , కాలనీవాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



బాలాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 03):నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ ను శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకమై పనిచేస్తూ సంక్షేమ పాలనకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ హౌసెస్ కోఆర్డినేటర్ నాయిని కామోజీ తిరుపతయ్య తో పాటు సభ్యులు జె. ప్రశాంత్ కుమార్, బి. నర్సింగరావు, కే. మహేష్, మధు, జగదీష్, శేషు, సత్యనారాయణ, కోటయ్య, హనుమంతరావు, వెంకటయ్య, నర్సింగ్ రావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ మరింత కృషి చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు.

# ఫ్యూచర్ సీటి కమిషనరేట్ పరిధిని షాద్‌నగర్ జిల్లాగా ఏర్పాటు చేయాలి

– షాద్‌నగర్ జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి వెంకటేష్





కొందుర్గు, మేజర్‌న్యూస్(జనవరి 03): రంగారెడ్డి జిల్లా పరిధి సగం పట్టణ ప్రాంతంగా, మరో సగం గ్రామీణ ప్రాంతంగా ఉందని, గ్రామీణ ప్రాంతాన్ని షాద్‌నగర్ జిల్లాగా ఏర్పాటు చేయాలని షాద్‌నగర్ జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి దర్గా వెంకటేష్ కోరారు. శనివారం మండల పరిధిలోని పర్వతాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, సీటి ప్రాంత ప్రజలతో పోటీ పడలేకపోతున్నారని, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, అందువల్ల గ్రామీణ ప్రాంతాన్ని షాద్‌నగర్ జిల్లాగా ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే గ్రామంలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాత్మాజ్యోతిరావు పూలే, చత్రపతి సాహు మహారాజ్ కురమ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీర్ అంబేద్కర్ వంటి మహానీయుల విగ్రహాల ఏర్పాటుకు ఎం రాధకృష్ణ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ అశోక్, ఉప సర్పంచ్ దామోదర్ రెడ్డి, వార్డు సభ్యులు కె యాదయ్య, విద్యాసాగర్, డి రాకేష్, ఎం సురేష్, కె సరిత, పద్మమ్మ, సునిత, కె జంగయ్య, డి వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఎం మల్లేష్, శ్యాంసుందర్, ప్రేమ్ కుమార్, డి అంజయ్య, రమేష్, సుధాకర్, రవికుమార్, మల్లేష్, జయ రాములు, ఎం రాధాకృష్ణ, అమరేందర్, ఎం వసంత్, ఉదయ్‌కృష్ణ, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు









షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 03)చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను షాబాద్ మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మహిళా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, మహిళల విద్య కోసం సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని త్యాగం చేసి విద్యను ఆయుధంగా చేసుకుని సమానత్వం కోసం పోరాడిన తన జీవితం అందరికీ మార్గదర్శకమని తెలిపారు.

జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్ అశోక్

షాబాద్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపాల్ శివరంజని ఆధ్వర్యంలో 45 మంది మహిళా ఉపాధ్యాయులను షాబాద్ సర్పంచ్ అశోక్ ఘనంగా సన్మానించారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

షాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. షాబాద్ లోని హోలీ స్పిరిట్ హైస్కూల్లో ప్రిన్సిపల్ సిస్టర్ సంగీత ఆధ్వర్యంలో, మన్మర్రి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అశోక్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, రచయిత్రి, స్ఫూర్తి ప్రదాత అని, భర్త ప్రోత్సాహంతో అక్షరాలు నేర్చుకుని అంధకారంలో జీవిస్తున్న తోటి మహిళలకు, బాలికలకు అక్షరజ్ఞానం అందించిన భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు అని తెలిపారు. ఆమె పాఠశాలకు వెళ్లేటప్పుడు కొంతమంది అగ్రవర్ణాల వారు ఆమెపై బురద, పేడ విసిరేవారని, అయినా సరే ఆమె వెనకడుగు వేయకుండా సంచిలో మరో చీరని తీసుకెళ్లి పాఠశాలకు వెళ్లాక మార్చుకొని పిల్లలకు పాఠాలు బోధించే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాబాద్ ఎంపీడీవో అపర్ణ,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,సర్పంచ్ గుండాల అశోక్, ఉప సర్పంచ్ దండు రాహుల్, మహిళా ఉపాధ్యాయులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కెఎల్ఆర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



బాలాపూర్,మేజర్ న్యూస్ (జనవరి 03): బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, విద్యాదాత, ప్రజా నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ నింగాని జంగయ్య తోపాటు పలువురు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాల్ నింగని జంగయ్య, 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ లక్ష్మీశెట్టి మనోహర్, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తొట్ల భాను ప్రసాద్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.., బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, పేదల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం లక్ష్మారెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఆయన నాయకత్వం ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా పనిచేస్తామని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్‌రావుకు ఎల్.ఎన్.రెడ్డి శుభాకాంక్షలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 03): కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి తాను మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపినట్లు కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణలో మాజీ సర్పంచ్‌లకు పెండింగ్ బిల్లుల చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనతపై అసెంబ్లీలో నిలదీయాలని హరీష్‌రావును కోరడం జరిగిందని లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. హరీష్‌రావును సత్కరించి శుభాకాంక్షలు తెలిపినవారిలో బిఆర్ఎస్ ఆమనగల్లు మండల నేత పొనుగోటి అర్జున్‌రావు తదితరులున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# సావిత్రిబాయి పూలెకు కడ్తాల్ సర్పంచ్ ఘన నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 03): భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలె జయంతి వేడుకలను శనివారం కడ్తాల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ రాయికంటి బిక్షపతి హాజరై స్థానిక నాయకులతో కలిసి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బడుగు, బలహీనవర్గాల చైతన్యానికి, విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలె చేసిన సేవలను సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయతి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యపరిరక్షణకు పంచాయతి పాలకవర్గం కృషి

– మైసిగండి సర్పంచ్ ప్రేమజవహర్‌లాల్ నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 03): ప్రజారోగ్య పరిరక్షణకు పంచాయతి పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తున్నట్లు కడ్తాల్ మండలం మైసిగండి సర్పంచ్ జతావత్ ప్రేమజవహర్‌లాల్ నాయక్ తెలిపారు. గ్రామపంచాయతి పరిధిలోని అన్ని వార్డులలో ప్రజలకు మౌళిక వసతుల కల్పన, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతున్నందున ప్రజలు తమ కాలనీలలో ఏవైనా ఇబ్బందులు ఉంటే పాలకవర్గసభ్యుల దృష్టికి తేవాలని కోరారు. ఈ మేరకు శనివారం మైసిగండి గ్రామంలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్, ఉపసర్పంచ్‌లు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కాలనీలలో ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేతావత్ హీరాసింగ్ నాయక్, గ్రామ కార్యదర్శి జంగయ్య , మాజీ వార్డు సభ్యులు తులసిరామ్ ప్రవీణ్, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.